

22న గుడిపాలలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజా సమస్యల పరిష్కారానికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈ నెల 22న గుడిపాల మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు వరకు సంబంధిత మండలంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు.

సమన్వయంతో పనిచేయండి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎన్నికల ప్రకియలో తహశీల్దార్ మొదలు బిఎల్ఓల వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా సచివాలయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, బిఎల్ఓలతో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024కు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీలో మండలస్థాయిలో తహశీల్దార్లు ప్రధానభూమిక పోషించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఇప్పటివరకు చేరికలు, తొలగింపులకు సంబంధించి అందిన క్లైయిమ్‌లలో ప్రతి క్లైయిమ్‌ను తహశీల్దార్ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డెత్, షిఫ్టెడ్, రిపీటెడ్ ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్లను బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ల వారీగా తొలగించు ప్రక్రియలో అందుకు సంబంధించి సంబంధిత డాక్యుమెంట్లు ఉన్నది లేనిది మరొక మారు సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రకియలో భాగంగా మండల స్థాయిలో తహశీల్దార్లు, డీటీ, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, బిఎల్ఓలు ఎన్నికల నియమావళికి సంబంధించి ప్రతి అంశంపై అవగాహన ఏర్పరచుకోవాలని తెలిపారు. వీరితో పాటు ఎంఈఓలు, సర్వేయర్,డిజిటల్ అసిస్టెంట్లతో మండలస్థాయి బందాలు, ఇదే విధంగా నియోజకవర్గస్థాయిలో కూడా బందాలు ఏర్పాటు కావాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు ఉన్న యువత తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వీప్ యాక్టివిటీని ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ఓటర్ల జాబితాలో చేరికలు, తొలగింపు, షిఫ్టెడ్, డెత్ తదితర అంశాలకు సంబంధించి, పోలింగ్ స్టేషన్‌ల రేషనలైజేషన్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, పలమనేరు ఆర్‌డిఓ శివయ్య కలెక్టరేట్ ఏవో కులశేఖర్, ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్, మున్సిపల్ కమిషనర్లు, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధునికి శ్రీశైలం మల్లన్న పట్టువస్త్రాలు

ప్రజాశక్తి- కాణిపాకం: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానం, శ్రీశైలం ఆలయం నుండి పట్టు వస్త్రాలను దేవస్థానం శ్రీశైల దేవస్థానం ఈవో లవన్న, బోర్డు సభ్యులు జగదీశ్వర్‌రెడ్డి, విజయలక్ష్మి సమర్పించారు. వీరికి చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశురాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదలు, శేష వస్త్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం ఏఈవో మోహన్, కాణిపాకం దేవస్థానం ఏఈఓ కష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు కోదండపాణి, వాసు, స్వాములు ఉన్నారు.


వినాయక స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఈవో లవన్న



మూషిక వాహనంపై ఊరేగిన వినాయకుడు

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 18వ తేదీ సోమవారం నుంచి జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజు గురువారం వినాయకుడు మూషిక వాహనంపై కన్నులపండుగా ఊరేగారు. ఉత్సవ ఉభయదారులైన కాణిపాకం, తిరువనంపల్లె, కానిపాక చినకాంపల్లి గ్రామాలకు చెందిన విశ్వకర్మ వంశస్థులచేత స్వామివారి మూలవిరాట్‌కు ఉదయం అభిషేకం నిర్వహించారు. తరువాత వివిధ రకాల సుగంధ పరిమళ పుష్పాలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం ఆలయ ఈవో వెంకటేశులు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మోహన్‌రెడ్డి, అర్చకులు సోమశేఖర్ గురుకుల్, గణేష్ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలోని అనివేటి మండపంలోని యాగశాలలో సిద్ధిబుద్ధి సమేత ఉత్సవమూర్తులను ఉంచి వేదపండితుల మంత్ర ఘోషనడుమ అభిషేకించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. తరువాత మయూర వాహనంపై ఉత్సవమూర్తులను ఉంచి మంగళ వాయిద్యాలు నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు వేదపండితులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

నగరంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇండియన్ స్వచ్ఛత లీగ్ -2లో భాగంగా స్వచ్ఛతా హీ సేవాకార్యక్రమాలు విస్తతంగా జరుగుతున్నాయని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. బుధవారం రాత్రి కట్టమంచి వినాయక నిమజ్జనం కేంద్రం వద్ద 'గార్బేజ్ ఫ్రీ సిటీస్' కార్యక్రమాన్ని కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా సామగ్రిని అక్కడికక్కడే సేకరించి తరలించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచారు. భక్తులకు ఇచ్చే ప్రసాదాలకు ఆకులతో చేసిన కప్పులను వినియోగించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, పౌరుల బాధ్యతపై కమిషనర్ అరుణ అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే యువతను భాగస్వామ్యం చేస్తూ మొక్కలు నాటే కార్యక్రమం, పార్కులను శుభ్రం చేయడం, 2కే రన్ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, నగరపాలక సంస్థ కార్మికులు పాల్గొన్నారు.

జిజెఎం ట్రస్టు ఆధ్వర్యంలో

అన్నదానం



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక పిసిఆర్ కాలేజ్ గేట్ వద్ద గురజాల జగన్ మోహన్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురజాల జగన్మోహన్ తండ్రి చెన్నకేశవ నాయుడు మాజీ పార్లమెంటు సభ్యులు ఆదికేశవులు నాయుడు సత్యప్రభ దంపతుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మురకంబట్టు వద్ద ఆదికేశవులు నాయుడు విగ్రహానికి నివాళర్పించారు. అనంతరం పిసిఆర్ కాలేజ్ గేట్ వద్ద 1000 మందికి అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ శ్రీనివాస ట్రస్ట్ ద్వారా ఆదికేశవులు నాయుడు కుటుంబం చిత్తూరు జిల్లా వ్యాప్తంగా చిత్తూరు ఎన్నో అభివద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కాజూరు బాలాజి, దుద్ది రమణ, తెలుగు యువత నాయకులు వినయ్ చౌదరి, హేమాద్రి నాయుడు, కొండమిట్ట ఆనంద్, కాజూరు రాజేష్, అప్పోజి, మధుసూదన్ నాయుడు, తులసి, గంగన్నపల్లె గోపి, చిన్నా, టైగర్ నరసింహులు, చలపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి నిల్వలతో దోమల బెడద

పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ప్రజాశక్తి - నగరి : నగరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో వున్న మండపంవద్ద వర్షపు నీరు నిలవడంతో దోమల బెడద అధికంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని పలుమార్లు మున్సిపల్ అధికారులకు చెప్పినా దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు వాపోతున్నారు.దోమల వల్ల అనేక రకాల అంటు రోగాలు వ్యాపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి నిల్వ వున్న మురికి నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈవోఆర్‌డిగా లక్ష్మీదేవి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- సోమల: సోమల మండల ఈవో ఆర్డీగా లక్ష్మీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గంగవరం మండలం గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ్యోన్నతిపై సోమల మండల విస్తరణ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం సోమల సచివాలయాన్ని, చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ప్రజాశక్తితో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు వారి వారి పంచాయతీల పరిధిలో మురుగునీటి కాలువల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, త్రాగునీటి సరఫరా నిరంతరం పర్యవేక్షిస్తూ రానున్న వర్షాకాలంలో పంచాయతీల పరిధిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్థానిక ఎంపీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు శాఖ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మనోహర్ మాట్లాడుతూ గురజాడ తన రచనలలో కేవలం కవిగానే కాక రచనల్లో ఆనాటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలను ఖండిస్తూ ఒక సంస్కర్తగా తనలోని మానవతను చాటుకున్నాడని తెలిపారు. తెలుగు శాఖ అధ్యక్షులు ఉషారాణి, తెలుగు అధ్యాపకులు ధర్మమూర్తి పోటీల్లో విజేతలకు ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానం చేశారు.

సచివాలయాల్లో పౌర సేవలు పెంపు : డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాల స్థాయిలోనే పౌరసేవలను దాదాపు 540 సేవలను అందజేయడం జరుగుతున్నదని, ఈ సేవలను విస్తతం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. గురువారం డిఆర్ఓ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో సచివాలయ స్థాయిలో నోటరీ, అఫిడవిట్ సేవలకు సంబంధించిన అంశంపై జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రావుతో కలసి నోటరీ వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సచివాలయ సేవలను విస్తతం చేయడంలో భాగంగా సచివాలయాల ద్వారా జనన, మరణ ధ్రువపత్రాల జారీ, మ్యూటేషన్‌లకు సంబంధించి వారంలో రెండు రోజులు సోమ, గురువారాలలో నోటరీలు అందుబాటులో ఉండి సామాన్య ప్రజలకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏ సచివాలయానికి ఏ నోటరీ అనే దాన్ని మ్యాపింగ్ చేయడం జరుగుతుందని డిఆర్ఓ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న నోటరీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి : సిఐటియు



ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఏరియా ఆసుపత్రిలో పారిశుధ్య కార్మికులకుగా పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడునెలల జీతాన్ని వెంటనే చెల్లించాలని సిఐటియు పట్టణ అధ్యక్షకార్యదర్శులు గిరిధర్ గుప్తా, సుబ్రహ్మణ్యంలు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా గురువారం పారిశుధ్య కార్మికులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ఎంకు అందించారు. వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఎన్నోఏళ్ల నుంచి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తూ హాస్పటల్‌కి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తమ బాధ్యతలను నెరవేరుస్తున్నారని తెలిపారు. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. సకాలంలో జీతాలు రాకపోవడంతో ఇంటి అద్దెలు, నిత్యావసర సరుకులు తీసుకోలేక పోతున్నారని, బయట వ్యక్తుల చేత అధిక వడ్డీలు తెచ్చి నరకయాతన అనుభవిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జయంతి, రాజా, సుధాకర్, కార్మికులు లోకేష్, జయమ్మ, బుజ్జమ్మ,, శ్యామల, నారాయణమ్మ, కష్ణమ్మ, గీత పాల్గొన్నారు.

పాత్రికేయుల పిల్లలకు

ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య

చిత్తూరు కలెక్టర్‌కు పాత్రికేయుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో పనిచేస్తున్న పాత్రికేయుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించడానికి నిర్వాహకులు సహకరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా కన్వీనర్, చిత్తూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎం.లోకనాథన్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కెఎం.అశోక్ కుమార్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఎలాంటి రుసుం లేకుండా ఉచిత విద్యను అందించాలని ఇటీవల పాత్రికేయులు చిత్తూరు కలెక్టర్ షణ్‌మోహన్‌ను కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. దీనిపై కలెక్టర్ సగిలి షన్మోహన్ స్పందిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రతులను గురువారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయులకు అందివ్వడం జరిగింది. దీనిపై యూనియన్ నాయకులు మాట్లాడుతూ సమాజసేవలో భాగంగానే పాత్రికేయుల వృత్తి కూడా కొనసాగుతోందన్నారు. పాత్రికేయుల వేతనాలు, భృత్యం లాంటి విషయాలను పరిగణలోకి తీసుకున్న కలెక్టర్ జర్నలిస్టుల కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ విషయాన్ని ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు ఆలోచించి పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్య అందించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు మహేష్, సంయుక్త కార్యదర్శి షకీల్, కోశాధికారి పవన్‌కుమార్ పలువురు సీనియర్‌పాత్రికేయులు పాల్గొన్నారు.



కలెక్టర్ సిఫార్సు లేఖలను చూపుతున్న ప్రెస్‌క్లబ్ అధ్యక్షకార్యదర్శులు

కల్పవృక్ష వాహనంపై శ్రీ మలయప్ప




ప్రజాశక్తి- తిరుమల: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన గురువారం ఉదయం శ్రీ మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో దర్శనమిచ్చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల గోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు అభయమిస్తారు. ఈవాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారికి శ్రీవిల్లి పుత్తూరు మాలలు

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తమిళనాడులోని శ్రీవిల్లి పుత్తూరు నుండి గోదాదేవి మాలలు గురువారం తిరుమలకు చేరుకున్నాయి. ముందుగా తిరుమలలోని శ్రీ బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్దగల శ్రీ పెద్దజీయర్ మఠానికి మాలలను తీసుకొచ్చారు. అక్కడ తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ సెల్లదొరై, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ ఈవో ముత్తురాజ, ట్రస్టుబోర్డు సభ్యుడు మనోహరన్ కలిసి ఆలయ మాడవీధుల గుండా మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా గోదాదేవి మాలలను శ్రీవారి ఆలయంలోకి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఈవో ఎవి.ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవి మాలలను తిరుమల శ్రీవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వీటిని గరుడసేవలో స్వామివారికి అలంకరిస్తామని తెలిపారు.

భూదేవి అవతారం గోదాదేవి

శ్రీవిల్లిపుత్తూరులో గోదాదేవికి అలంకరించిన మాలలను గరుడసేవ రోజు స్వామివారికి అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవిల్లిపుత్తూరులోని శ్రీరంగమన్నార్ స్వామివారి ఆలయానికి గోదాదేవి తండ్రి శ్రీపెరియాళ్వార్ పుష్పకైంకర్యం చేసేవారని, రంగనాథునిపై అనన్యభక్తి కలిగిన శ్రీగోదాదేవి పూలమాలలను మొదట తాను ధరించి ఆ తరువాత స్వామివారికి పంపేవారని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన పెరియాళ్వార్ తన కుమార్తెను మందలించారని, ఆ తరువాత గోదాదేవి ధరించకుండా పంపిన మాలలను శ్రీరంగనాథుడు తిరస్కరించారని పురాణ కథనం. గోదాదేవి శ్రీవారి దేవేరి అయిన భూదేవి అవతారమని భావిస్తారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, శ్రీవిల్లిపుత్తూరు ఆలయ స్థానాచార్యులు రంగరాజన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



22న గరుడ సేవకు ప్రత్యేక ఏర్పాట్లు

నిరంతరాయంగా అన్నప్రసాదాలు
గ్యాలరీల రీఫిల్లింగ్ ఏర్పాట్లు
పటిష్ట భద్రతా ఏర్పాట్లు

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 22న శుక్రవారం జరుగనున్న గరుడసేవ రోజున విశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల సౌకర్యార్థం టీటీడీ విస్తతంగా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు 2 లక్షల మంది భక్తులు గ్యాలరీల్లో వేచి ఉండే అవకాశముంది. గరుడసేవ దర్శనం కోసం ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్లలో వేచి ఉండే భక్తులను సుపథం, సౌత్‌వెస్ట్ కార్నర్, గోవింద నిలయం నార్త్ వెస్ట్‌గేట్, నార్త్, ఈస్ట్ గేట్ల ద్వారా గ్యాలరీల్లోకి అనుమతించేలా అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గరుడ వాహనాన్ని రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరూ దర్శించుకునేలా అర్ధరాత్రి 2 గంటల వరకైనా నెమ్మదిగా ముందుకు కదిలేలా ప్రణాళిక రూపొందించారు. గరుడసేవ దర్శనం కోసం బయట వేచి ఉండే భక్తులు తమవంతు వచ్చే వరకు సంయమనంతో వేచి ఉండి భద్రతా విభాగం నిబంధనలు పాటించాలని టిటిడి కోరడమైనది. మాతశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఉదయం 8 నుండి రాత్రి ఒంటి గంట వరకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తారు. గ్యాలరీల్లోనూ ఉదయం నుండి రాత్రి వరకు పులిహోర, టమోటా బాత్, బిసిబెళాబాత్ తదితర అన్నప్రసాదాల ప్యాకెట్లు పంపిణీ చేస్తారు. భక్తుల కోసం 2.50 లక్షల మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేశారు. ఆలయ నాలుగు మాడవీధుల్లో పరిశుభ్రత, కాటేజీలు, యాత్రికుల వసతి సముదాయాలు, సామూహిక మరుగుదొడ్ల వద్ద మెరుగైన పారిశుధ్యం కోసం బ్రహ్మోత్సవాల రోజుల్లో అదనంగా 247 మంది, గరుడసేవ నాడు అదనంగా మరో 774 మందిని ఏర్పాటు చేశారు. భక్తుల కోసం నాలుగు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 524 తాగునీటి డ్రమ్ములను ఏర్పాటుచేసి శ్రీవారి సేవకుల ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాలకు దాదాపు 1130 మంది టీటీడీ నిఘా, భద్రతా సిబ్బందితోపాటు 3,600 మంది పోలీసులతో పటిష్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. గరుడసేవకు ప్రత్యేకంగా 1200 మంది పోలీసులతో అదనపు భద్రత కల్పించారు. ఆలయ మాడ వీధులు, ఇతర ప్రాంతాల్లో 2,770 సిసి కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షిస్తారు. ఘాట్ రోడ్లలో భక్తుల భద్రతను దష్టిలో ఉంచుకుని గురువారం సాయంత్రం 6 గంటల నుండి సెప్టెంబరు 23వ తేదీ శనివారం ఉదయం 6 గంటల వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలను టీటీడీ రద్దు చేసింది. తిరుపతిలోని అలిపిరి పాత చెక్ పాయింట్ వద్ద ద్విచక్ర వాహనాలను పార్క్ చేసుకునే సదుపాయాన్ని టీటీడీ కల్పిస్తోంది. భక్తులు ఈవిషయాన్ని గమనించి టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసి బస్సుల్లో 3 వేల ట్రిప్పుల ద్వారా దాదాపు 3లక్షల మందిని తరలించేందుకు చర్యలు చేపట్టారు. భక్తులకు వైద్యసేవల కోసం మాడవీధుల్లో నాలుగు మూలల్లో మొబైల్ క్లినిక్‌లు, 7 అంబులెన్సులు, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది ఏర్పాటు చేస్తారు. గరుడసేవ నాడు వాహనసేవను తిలకించేందుకు మాడ వీధులు, భక్తుల రద్దీ ఉన్న మ్యూజియం, వరాహస్వామి విశ్రాంతి గహం, అన్నదానం కాంప్లెక్స్, రాంభగీచా విశ్రాంతి గహం, ఫిల్టర్ హౌస్ ఇతర ప్రాంతాల్లో కలిపి 20 పెద్ద డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

నవయుగ వైతాళికుడు గురజాడ



ప్రజాశక్తి- వెదురుకుప్పం : నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాలు డాక్టర్ వైయస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఘనంగా జరిగాయి. విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ బాధ్యత కలిగిన పౌరుడిగా సమాజాన్ని ఉద్ధరించే రచనలు గురజాడ రాశారన్నారు. ఆయన జాడలు ప్రజలు ఆచరించి నడిచే బాటగా సమాజం గుర్తించిందన్నారు. దురాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా రచించిన ఆయన రచనలు సమాజాన్ని నేడు విజయపథంలో నడిపిస్తున్నాయన్నారు. డాక్టరు ప్రభాకర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా.కె. భీమ మోహన్ రావు మాట్లాడుతూ కన్యాశుల్కం లాంటి ఎన్నో దురాచారాలు సమాజాన్ని పీడిస్తున్న రోజుల్లో నిస్వార్థంగా దేశాన్ని ప్రేమిస్తున్నానంటూ సమాజానికి సందేశాన్నిస్తూ, సమాజోద్ధరణకు వందల ఏళ్ల ముందే రచనలు చేశారన్నారు. ఆయన రచనలు ఎందరో రచయితలకు సంఘ సంస్కర్తలకు, బాధ్యత గల పౌరులకు ఆదర్శంగా నిలిచా యన్నారు. వీరి రచనల పై ఇప్పటికీ ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. నేటి తరం గురజాడ గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




ఘనంగా గురజాడ జయంతి

కార్వేటినగరం: 'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్, వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయ్..' అన్న గురజాడ అప్పారావు మాటలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు తెలిపారు. గురువారం కళాశాల తెలుగు గద్య తిక్కనగా పేరు గాంచిన గురజాడ అప్పారావు జయంతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలుగు అధ్యాపకులు మాట్లాడుతూ గురజాడ అప్పారావు చేసిన సమాజ సేవలను కొనియాడారు. అలాగే ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ కన్యాశుల్కం, నాటకంతో స్త్రీల హక్కుల గురించి ఆనాడే సమాజానికి గుర్తు చేశారు. సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన వారిలో గురజాడ ప్రథమమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సీఎస్ లత, జోగిప్రసాద్,కార్తీక్, లావణ్య, జేజీసీ మెంటర్ లోకేశ్వర్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.



నగరి: సంఘ సంస్కరణలో గురజాడ పాత్ర కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. గురువారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు మాతృభాష అనువుగా ఉంటుందని వివరించారు. మాతృభాషను సంస్కరించడంతో పాటు ఆనాటి సమాజాన్ని సంస్కరించడానికి గురజాడ చేసిన కృషిని కొనియాడారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ సి చిన్న పాపమ్మ ఆనాటి స్త్రీ జనోద్ధరణకై పాటుపడిన విధానాన్ని వివరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వారు చేసిన పోరాటాలను వివరించారు. కన్యాశుల్కం నాటక ప్రదర్శన ద్వారా ఆనాటి సమాజాన్ని గురజాడ చైతన్య పరచిన తీరును, దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా... దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్.. అనే గురజాడ వారి దేశభక్తి గేయం ద్వారా ఉత్తేజ పరచిన తీరు ప్రశంసనీయమన్నారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ పి వరలక్ష్మి గురజాడ రచించిన కన్యక, పూర్ణమ్మ, లవణ రాజు కల, మనిషి, దిద్దుబాటులను సంక్షిప్తంగా సమీక్షించారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అరుణకుమారి, తమిళ అధ్యాపకులు జ్యోతి పాల్గొన్నారు.

ఏర్పేడు: గురజాడ అప్పారావు 161 జయంతిని పాపానాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉమా మాట్లాడుతూ ఆధునిక మహిళా జీవితాన్ని తన రచనలతో మలుపు తిప్పిన నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు అని కొనియాడారు. కన్యాశుల్కం నాటకం, పుత్తడి బొమ్మ పూర్ణమ్మ కవిత ద్వారా మహిళల్లో చైతన్యాన్ని కలిగించారన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకులు నాదెండ్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ దేశమును ప్రేమించుమన్నా అనే గేయం అన్ని దేశాల వారు పాడుకోగలిగే విధంగా రాశాడన్నారు. గురజాడ సూచించిన ప్రతి అక్షరం ప్రతి జాతికి మేలుకొలుపు అయిందన్నారు. తెలుగులో తొలి కథ దిద్దుబాటు గురజాడ సృష్టేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో సువర్ణ, వెంకట సుబ్బయ్య, సురేష్, మణిరత్నం, ఉమాశేఖర్ రెడ్డి, శంకరయ్య, షమీర్ అహ్మద్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



ఎస్వీయూలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విశ్రాంత టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్వీయూ వీసీ ఆచార్య కె.రాజారెడ్డి గురువారం ప్రారంభించారు. ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ అండ్ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారు ఈ శిబిరాన్ని సంయుక్తంగా నిర్వహించారు. బోధన, బోధనేతర సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతాచార్యులు ఆదినారాయణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , కృష్ణయ్య, శ్రీనాథ్, కోదండరామి రెడ్డి, పాపారావు, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.



జనసేన కార్యదర్శుల నియామకం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యదర్శులు నియామకాన్ని గురువారం చేపట్టారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కోట వినుత సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణ ప్రధాన కార్యదర్శిగా పేట చిరంజీవి, కార్యదర్శిగా ఉదయ్ కుమార్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, శ్రీకాళహస్తి పట్టణ ఉపాధ్యక్షుడిగా తోట గణేష్ ని ఎన్నుకుంటూ నియామక పత్రాలు అందజేశారు. రానిన ఎన్నికల్లో పార్టీ గెలుపుకు వీరంతా పనిచేయాలని వినుత పిలుపునిచ్చారు. దండి రాఘవయ్య, కొప్పల గోపి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండొచ్చని మునిసిపల్ కమిషనర్ రమేష్ బాబు సూచించారు. కొండమిట్ట వాటర్ ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో గురువారం స్వచ్ఛ హి సేవ కార్యక్రమము నిర్వహించారు. వార్డు పరిధిలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించి, పరిసరాల పరిశుభ్రత వలన కలిగే లాభాలను వివరించారు.

శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాశక్తి - కార్వేటినగరం: రాష్ట్రీయ సేవాసమితి చొరవతో మహిళా పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యార్థం గురువారం మండల పరిధిలోని డీఎం పురం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం అన్నారు. ఈ సందర్భంగా రాస్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చెన్నైవారి సహకారం ఏర్పాటు చేసి ఉచితం వైద్యపరీక్షలకు 160 మంది హజరయ్యారని వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని తెలిపారు. అందులో 18 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించి వారికి చెన్నైలోని శంకర్ నేత్రాలయ ఆస్పత్రిలో ఆఫరేషన్ చేయడానికి అన్ని సౌకర్యాలతో తరలించామన్నారు. కంటి చూపు తగ్గిన వారు ఆలస్యం చేయకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం మాజీ ఏఎంసీ చైర్మన్ క్రిష్ణయాదవు మాట్లాడుతూ రాస్ కార్యక్రమాలు ఆదర్శవంతమని, వారు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రాస్ అధికారులు నాగరాజు, రవి, ప్రకాష్, భారతి, సుజాత, గౌరి, మునివేలు పలువురు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలపై వ్యాసరచన పోటీలు



ప్రజాశక్తి-నగరి : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు టి.ధణి నాణ్యతా ప్రమాణాలపై గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నాణ్యతా ప్రమాణాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలన్న ఉద్దేశ్యంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ సంస్థ గురించి విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు తద్వారా సమాజానికి చేరవేయడమే వ్యాసరచన పోటీల ప్రధాన ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. పోటీలో ప్రథమ బహుమతి పొందిన వారికి రూ.1000, ద్వితీయ బహుమతి పొందిన వారికి రూ.750, తృతీయ బహుమతిగా రూ.500 చొప్పున నగదు బహుమతి అందజేయగా కన్సులేషన్ బహుమతిగా రూ.250 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎబిసిడి వర్గీకరణ చేపట్టాలి: ఎంఆర్పిఎస్



ప్రజాశక్తి -బంగారు పాళ్యం: కులాల ఎబిసిడి వర్గీకరణ చేపట్టాలని పూతలపట్టు నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కన్వీనర్ ఉమాపతి మాదిగ అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి జరిగే పార్లమెంటు సమావేశంలో కులాల ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని, అణగారిన మాదిగలకు అన్యాయం జరుగుతోందని, మాదిగలు ఎదుగుదలకు రిజర్వేషన్ ఎంతో ఉపయోగ పడుతా యన్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మాదిగలకు అన్యాయం జరుగుతోందని ఏ బి సి డి వర్గీకరణలోనే మాదిగలు అభివృద్ధి చెందు తారన్నారు ఈ కార్యక్రమంలో తులసి మాదిగ హరిబాబు మాదిగ, దినకర్ మాదిగ, అజయ్ మాదిగ, మంజునాద్ మాదిగ, నాగభూషణం మాదిగ, వనమ్మ మాదిగ, రాజా మాదిగ, ప్రసాద్ మాదిగ, పార్వతి మాదిగ పలువురు సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

25న రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అందరూ పాల్గొనాలి

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25వ తేదీన జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రాథమిక పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు ఈ జిల్లా హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొనాలని జిల్లా పరిషత్ బిక్ష నాయకుడు కండ్రిగప్రధానోపాధ్యాయులు కుక్క రమణయ్య విలేకరుల సమావేశంలో తెలిపారు. 25వ తేదీ జరగబోవు రాష్ట్రస్థాయి ఉమ్మడి చిత్తూరు జిల్లా హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు క్రీడాకారులకు 25వ తేదీ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే ఉమ్మడి చిత్తూరు జిల్లా హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక ఈనెల 25 వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బి. ఎన్ కండ్రిగ నందు జరుగును. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని అన్ని మండలాల క్రీడాకారులు జరగబోవు ఈపోటీలలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటారని సుమారు 350 నుండి 450మంది క్రీడాకారులు , 50 నుండి 75మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ ఉన్ననత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రధానోపా ధ్యాయులతో పాటు 100 సంఖ్యలలో పాల్గొంటారని లల ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు ప్రధానోపాధ్యాయులు కుక్క రమణయ్య తెలిపారు. ఈనెల 29వ తేదీన తెనాలి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో బుచ్చినాయుడు కండ్రిగ జిల్లా పరిషత్ గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు తెనాలిలో జరగబోవు పోటీల్లో పాల్గొని ఘనవిజయాలు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మంచి పేరు గౌరవం తెస్తారని మనసారా ప్రతి ఒక్కరూ ముఖ్యంగా మీడియా మిత్రబృందం పాల్గొంటారని మండల ప్రజలు స్థానిక నియోజకవర్గం ప్రజలు కోరుతూ ఆశిస్తూ విద్యార్థిని విద్యార్థులు ఘన విజయం సాధించాలని ప్రార్థనలు చేస్తున్నార ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శీను, ఆంగ్ల ఉపాధ్యాయులు ధనంజయులు, సైన్సు ఉపాధ్యాయ సురేష్ బాబు, బుచ్చినాయుడు కండ్రిగ ఉన్నత పాఠశాల చదివి అదే పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయుడిగా బాధ్యత తీసుకుని విద్యార్థిని విద్యార్థులకు ఘన విజయంతో నడిపించాలని ఆశిస్తున్నారు. ఈ సమావేశంలో పి. ఈ.టి.లు. కిషోర్ కుమార్, మస్తానయ్య, మండల విద్య శాఖాధికారులు కే.రవీంద్ర నాథ్.2. మునిసుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎస్వీసిఈలో ఘనంగా ఓరియంటేషన్ డే



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి-కరకంబాడీ మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో గురువారం మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాలలో 2023-24 విద్యా సంవత్సంలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ డిఈఈ ఆర్.రాజశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేడు చాలా మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. కాని ఏ ఇంజినీరింగ్ కోర్సు అయినా పునాది వేయడానికి మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పాఠ్యాంశాలను చదవకుండా ఇతర ఇంజినీరింగ్ డిగ్రీ లేదన్న విషయాన్ని విస్మరిస్తున్నారన్నారు. ఏ సాంకేతిక పరిశ్రమ స్థాపించాలన్నా ఈ మూడు కోర్సులలో నిష్ణాతులైన ఇంజినీరింగ్ విద్యార్థులకే ప్రాధాన్య ముంటుం దన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఏకాగ్రతతో ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేయాలని, ఈ లోపే ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ ద్వారా బహుళజాతి కంపెనీలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాదిపతులు చంద్రశేఖర్ రెడ్డి, చిత్తరంజన్, లక్ష్మిదేవి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆచార్య డి శ్రీనివాసులుని కెమిస్ట్రీ విభాగంలో నియమించాలి

ఎస్వియు విసి కి వినతి

ప్రజాశక్తి - క్యాంపస్ :కర్నూలు జిల్లాలో నూతనంగా ఏర్పడిన క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా నియమితులైన ఆచార్య డి శ్రీనివాసుల్ని ఎస్వీ లోని కెమిస్ట్రీ విభాగంలో నియ మించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నేతలు విసి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కోశాధికారి సుందర్రాజు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయంలోని కెమిస్ట్రీ విభాగంలో విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న ఆచార్య డి శ్రీనివాసులు రెండు సంవత్సరాల క్రితం క్లస్టర్ యూనివర్సిటీ కుల సచివులుగా నియమి తులయ్యారన్నారు. పదవి పూర్తయినా జీఓ విడుదల చేసినా, తిరిగి ఎస్వీయూలోని విభాగంలో చేరక పోవడంపై పలు విమర్శలకు తావిస్తోందని ఆరోపించారు. ప్రొఫెసర్ డి శ్రీనివాసులు గత రెండు ఏళ్ల క్రితం డిప్యూటేషన్ పేరుతో ఎస్వీ యూనివర్సిటీ నుండి కర్నూల్ క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ప్రొఫెసర్ డి శ్రీనివాసులు కాలం పూర్తయినందున ఆయనను రిలీవ్ చేయాలంటూ రిజిస్ట్రార్ గా పదవిని కొనసాగకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ అయన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు బేకతర్ చేసి అక్కడే ఉండటంన్ని తప్పు పట్టారు. ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ విద్యార్థులకు తగిన బోధన ఉపాధ్యాయులు లేరని, ఈ విషయాన్ని యూనివర్సిటీ యాజమాన్యం దృష్టిలో పెట్టుకొని తక్షణమే ప్రొఫెసర్ రెడ్డి శ్రీనివాసులుకి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో వృత్తి నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కోశాధికారి గిరిరాజు, యూనివర్సిటీ సహాయ కార్యదర్శి వేణు, యువ ప్రసాద్, మోహన్, ప్రణీత్ సాయి పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసనలు

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ అధినాయకుడి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా రోజుకో పద్ధతిలో తెలుగు తమ్ముళ్లు తమ నిరసనను శాంతియుతంగా తెలిపారు. వీటిని కొనసాగిస్తూ గురువారం నాడు బీసీ సెల్ ఎస్సీ సెల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగింది. మొదటగా పట్టణ నడిబొట్టులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బాబుతో నేను అన్న ప్లే కార్డులను పట్టుకొని తెలుగు తమ్ముళ్లు తమ నిరసనను తెలిపారు. అనంతరం దీక్షా శిబిరానికి చేరుకుని దీక్షను కొనసాగించారు.

వన్యకుల క్షత్రియులు ఐక్యతగా ఉండాలి



ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని కుప్పి గాని పల్లి పంచా యతీ ప్రసన్న రాళ్ల గంగ మాంబ గుడి వద్ద వన్యకుల క్షత్రియ సంఘ సమావేశం కొంత మంది ముఖ్యనేతలతో క్షత్రియ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ భరత్ ఆదేశాల మేరకు గురువారం సమావేశం నిర్వహించారు. గుడిపల్లి మండల కో కన్వీనర్ రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో మండల వన్యకుల క్షత్రియ అధ్యక్షుడు సంపంగి , సింగిల్ విండో చైర్మన్ కృష్ణమూర్తి, యామగానపల్లి ఎంపీటీసీ ఈశ్వర్, ఎంపీటీసీ వెంకటేష్ , వెంకట స్వామి, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే ఆయుష్మాన్ భవ



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రజల ఆరోగ్యం కోసమే ఆయుష్మాన్ భవ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిందని బంగారుపాళ్యం సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యులు శిరీష అన్నారు. గురువారం వివిధ వ్యాధులపై వైద్యం అందించే విధానాన్ని పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ఆయుష్మాన్ భవ గుర్తింపు కార్డును మంజూరు చేస్తుందని దీనిని ఆన్‌లైనులో నమోదు చేసుకోవాలని ఐదు లక్షల రూపాయలకు లోపల చికిత్స ఖర్చును కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భవ కార్యక్రమం ద్వారా ఉచితంగా అందిస్తుందని దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుష్మాన్ లో అన్ని వ్యాధులకు చికిత్స అందించేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారని వాటి ద్వారా నమోదు చేసుకుని వ్యాధిని నయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి డాక్టర్లు యశ్వంత్, రాయల్, జ్యోతి, శరవణ, భరత్, విజయ్ కుమారి హెడ్‌నర్సు సుజాత సిబ్బంది నిజాముద్దీన్ పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు ఖండన



ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: చంద్రబాబు అరెస్ట్ ని దేశం మొత్తం ఖండిస్తోందని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ థామస్ , మాజీ సమన్వయకర్త చిట్టి బాబు నాయుడు , మండల తెలుగు యువత అధ్యక్షులు చంద్రబాబు రెడ్డి అన్నారు. మండలంలోని మంగుంట గ్రామానికి చెందిన ఎస్ఆర్ పురం మండల తెలుగు యువత అధ్యక్షులు చంద్రబాబు రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు టిడిపికి పూర్వ వైభవం రావాలని ప్రజలు ముందుకు రావడానికి జీర్ణించుకోలేకనే జగన్మోహన్ రెడ్డి రాజకీయ కుట్రలో భాగంగా చంద్రబాబు నాయుడిని అరెస్టు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య చెట్టి బాలాజీ నాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కుప్పం: కుప్పం నియోజక వర్గంలో చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన లు ఆగలేదు. ఆయన్ని వెంటనే విడుదల చేయాలని టిడిపి నాయకులు శాంతియుత నిరసనలు వ్యక్తం చేస్తూ ఆయన సొంత నియోజక వర్గమైన కుప్పంలో ప్రతిరోజు విభిన్నమైన నిరసన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే అవినీతి మచ్చలేని నాయకుడుగా పేరుపొందిన చంద్రబాబుపై ఈ దుర్మార్గపు రాష్ట్ర ప్రభుత్వం అవినీతి మచ్చ వేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వం 2024 లో ఇంటికి వెళ్లడం ఖాయమని టిడిపి నాయకులు వాపోతున్నారు. ఈ సందర్భంగా కుప్పం లో బాబుతో మేము సైతం అంటూ కుప్పం పురవీధుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



గంగాధర నెల్లూరు: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి రిమాండ్ తరలిం చారని నియోజకవర్గానికి చెందిన టిడిపి దళిత , ముస్లిం నేతలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షుడు స్వామి దాస్, పార్లమెంట్ టిడిపి ఎస్ఎస్సి ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, జిల్లా టిడిపి కార్యదర్శి తలారి రెడ్డప్ప, నియోజకవర్గం టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్యలు ఆధ్వర్యంలో గురువారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి ప్లేట్లు చేతుల్లో పెట్టుకొని భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు పాచిగుంట మనోహర్ నాయుడు భీమనేని చిట్టిబాబు నాయుడు నియోజవర్గ పరిశీలకులు మబ్బు దేవ నారాయణరెడ్డి , మండల బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతి యాదవ్, రిటైర్డ్ ఎస్పి చిన్నస్వామి, శివ ప్రసాద్, అరుల్, సంధాని, శాంత కుమార్, కొత్తపల్లి రమేష్, కండిగ శంకర్, సగికుమార్, ప్రకాష్ ,గోపి ,జాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్యాంపస్ :రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి కల్పిస్తుంటే అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు గురువారం ఖండించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రధాన ఆర్చ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నేతలు ప్లకార్డు లతో నిరసన వ్యక్తం చేశారు. ఆయనను అవమా నించడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, నాగేంద్ర, బిసన్న, గణేష్,హరీష్, సోమేష్, భీమేష్, చందు, విజయ్ లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుని నిరసిస్తూ మైనార్టీ ముస్లిం సోదరులు స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించింది. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ పాల్గొన్నారు.



క్రీడా ప్రాంగణంలో పిచ్చి మొక్కలు తొలగింపు

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన క్రీడా ప్రాంగ ణం లో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానంతో క్రీడా ప్రాంగణాన్ని పిచ్చి మొక్కలు , చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆటల పోటీలు ఆడుకునేందుకు క్రీడా ప్రాంగణం అసౌకర్యంగా ఉండడంతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానంతో క్రీడా ప్రాంగణాన్ని శుభ్రపరచి చిన్నారులు ఆడుకునేందుకు సౌకర్యవంతంగా తయారు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, తెలుగు అధ్యాపకులు ఈ వి నాయక్, పాఠశాల సిబ్బంది సురేష్, రామమోహన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రైతుకు బోరు మోటారు పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమలకు చెంది న ఎస్ జగన్ మోహన్ అనే రైతుకు వైయస్సార్ జలకళ ద్వారా ఇదివరకే వ్యవసాయ బోరు మంజూరు కావడంతో డ్రిల్ చేశారు. ఇందులో భాగంగా గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఈశ్వరయ్య, ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో రైతుకు బోరు మోటారు, స్టాటరు, పైపులు, కేబుల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం జలకళ ద్వారా ఉచితంగా బోరు వేయించి తదుపరి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇప్పించి మోటారు కేబుల్ పైపులు స్టార్టర్ అందించారని రైతుల పక్షపాతి అయిన జగన్ మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. రైతు జగన్మోహన్ మాట్లాడుతూ బోరు ఉచితంగా వేయించి అందుకు కావాల్సిన మోటార్ ఇతర పరికరాలను ప్రభుత్వం అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఈవో ఆర్ డి లక్ష్మీదేవి, ఏపీవో దినకర్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ కుమార్, దివ్యభారతి, రిజ్వాన్, కృష్ణయ్య పాల్గొన్నారు.




రిటైర్డు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మృతదేహానికి నివాళి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: రిటైర్డు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నారాయణప్ప (72)అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన 50 సంవత్సరాలుగా ఏడు గ్రామాలకు చెందిన పోస్ట్ ఆఫీస్ లలో సేవలు అందించి రిటైర్డ్ అయ్యారు. మండల టిడిపి అధ్యక్షుడు కిషోర్ గౌడ్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణప్ప మృతి పార్టీకి తీరని లోటని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, శేషు ,మంజునాథరెడ్డి బాబు, ఇమామ్, బాలాజీ, రామచంద్రప్ప పాల్గొన్నారు.



ఘనంగా స్వచ్ఛహీ సేవా పోటీలు

ప్రజాశక్తి -ఏర్పేడు : మండలంలోని పాత వీరాపురం పంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు ఘనంగా స్వచ్ఛహీ సేవ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెత్త లేని భారతదేశం స్వచ్ఛతాహి సేవ అనే అంశంపై వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు దేవరాజు గారు మాట్లాడుతూ అతి త్వరలోనే భారతదేశం సస్య శ్యామలమైన ఆరోగ్యకరమైన జీవన విధానం కలిగిన దేశంగా కీర్తి ప్రతిష్టలు పొందాలంటే దేశ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను కచ్చితంగా పాటించి మురుగు నీటిని వీధుల రోడ్లపైకి వదలకుండా కాలవలను ఉపయోగించాలని , ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణం కలుషితం కాకుండా ప్రజలందరూ సామాజిక బాధ్యత తీసుకోవాలని కోరారు.



పన్నీరు సెల్వంకు రుద్రాక్ష మాల బాహూకరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వంకు ఎంజీఎం సంస్థల అధినేత గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు రుద్రాక్ష మాలను బహూకరించారు. ఎంజీఎం హోటల్ ఆవరణలో పెరిగిన రుద్రాక్ష చెట్ల నుంచి సేకరించిన రుద్రాక్షలతో మాల తయారు చేసి ఇవ్వడం గమనార్హం. కాగా పన్నీర్ సెల్వం గురువారం తెల్లవారుజామున స్థానిక శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో రుద్రాభిషేకం పూజలో పాల్గొన్నారు.